చిత్రసమీక్షలు:

జలరుహోవారి 'రాజనందిని'

జలరుహోవారి తొలి జానపదచిత్రం 'రాజనందిని' సర్వాంగ శోభవంతంగా రూపొందింది, రంగులు తక్కువగా, సీమ నుండి వచ్చే 'కాస్ట్యూమ్' చిత్రాలకు అన్ని విధాలా దీటయినదనిపించుకుంది. వాటికీ దీనికీ, తేడా శాస్త్రిగారి జాను తెనుగు.

కథాసంవిధానం, నృత్య సంగీత ప్రయోగం నటన, సంభాషణలతీరు. అలంకరణ, దానిని రాణింపుకు తెచ్చిన ఛాయాగ్రహణం మొదలైన అంగోపాంగాలన్నీ అందంగా, అపశ్రుతులు లేకుండా కలసి అమరాయి. సింఫనీలో వాద్యాలలా ఒకదాని కొకటి ఉపశ్రుతిగా పలికేలా వీటి కలయికను హృద్యంగా సముచిత స్థాయిలో సమకూర్చిన దర్శకుడు వేదాంతం రాఘవయ్యగారు అభినందనీయులు.

'రాజనందిని' చిత్రం అక్కడక్కడ క్రింది మట్టానికి దిగిపోయినా, మొత్తం మీద తారస్థాయిలో, ధాటీగా, ధీమాగా అంగలు వేసుకుంటూ సాగి, మొదటినుండిచివరదాకా రక్తికట్టింది. చివర, మనమనసుకు హత్తుకుపోయే వ్యక్తులు ముగురు మళ్ళీరమ్మని చెబుతారు. వాళ్ళు: అంజలీదేవి నటించిన రమణి, అహంకారి వెంకయ్య దొంగలదొర జి. వరలక్ష్మి విమల. వీరు కాక, "ఈ అహంకారి నిన్ను క్షమించ లేదు" అంటూ తన తప్పును రాచరికితో ఒప్పుకుని, హుందాగా చనిపోయిన తిరుమల నాయకుడి (రాజబాల) పాత్ర గొప్పగా ఉంది.


నిజానికి ఇదొక్కటే కాక, ఇందులో అందరినీ అంత రీవిగానూ జీవించనిచ్చినందువల్ల చిత్రానికే అరుదైనరీవి అబ్బింది.

భూపతిఅనే దొంగల నాయకుడివల్ల తన ప్రజలు నానాక్షోభా పడుతున్నారనీ, అందుకు, పొరుగురాజు తిరుమలనాయకుడి మద్దతువున్నదనీ తెలిసికూడా, రామరాజు ఆత్మగౌరవం, రాచరీవి పేరిట నాయకుడి చెలిమి అర్థించడానికి అంగీకరించడు. యువరాజు జయచంద్రుడు నచ్చచెప్పిన కొద్దీ ఆయన కోపం రెచ్చిపోతుంది. ఇలా సంఘర్షణలో చిత్రం ఆరంభమవుతుంది. తరువాత జయచంద్రుడు స్వతంత్రించి, పొరుగు పరగణా వెళ్తాడు నాయకుడితో సంధికి. ఈ వైనాన్ని దొంగలదొర భూపతి పసిగడతాడు.


"రాజులిద్దరూ ఏకమైనారో—" అంటారు భూపతి కుడిభుజం కిరీటి; అతని బహిఃప్రాణం, భూపతికూన అయిన రమణీను. -కోట పట కోవాలని సూచించి.

"ఓ లెస్స—" అంటాడు అయ్యదొర భూపతి దొంగలు కోటను పట్టుకుంటారు. తిరుమల నాయకుడిని చంపివేస్తారు. నాయకుడి కూతురు శ్రీదేవిని, ఆమెదాది విమలనూ శ్రీదేవివలచిన జయచంద్రుడినీ బందీచేస్తారు. కాని జయచంద్రుడు, మామూలు సినీ కథలలో హీరోలా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' రకం మనిషి కాడు. తొందరపడి డ్యూయెట్లు పాడడు. నెమ్మదిగా, మనిషి తరహాను అర్థం చేసుకుని, ఆమెమీద గౌరవం కలిగిన మీదట, వాత్సల్యం పెల్లుబికిన మీదట ("నీకెవరూ అన్యాయం 'చెయ్యలేరు' రమణీ" అంటాడతడు) రమణిని ప్రేమిస్తాడు.

రేలంగి, మంచి హాస్యం చేస్తూ, సమస్యను పరిష్కరించడానికి మార్గాలు చూస్తున్నా అందరూ బందీలుగా ఉన్న ఆ సీతిలో జి. వరలక్ష్మి కొంచెం కారెక్టర్ యాక్షన్ చేసి, నిండుకొలువులో భూపతిని చంపేస్తుంది. రమణి దొంగలదొర కూన అయినా, దొరసాని బుద్ధిగల మనిషి. విమలచేసిన ఆశ్చర్యంలో ఆంతర్యం, న్యాయం గ్రహించి, గొప్ప ఔదార్యం చూపి, విమలను క్షమించి శ్రీదేవికి రాజ్యం ఇచ్చివేస్తుంది. అంతే కాదు; విమల ఫ్లాష్‌బాక్‌లో తనకథ ఏకరువు పెడితే, అంతా ఓపిగ్గా వింటుంది "ఇపుడిది ఎందుకు చెప్పినట్టూ?" అని మాట



'ఆడపెత్తనం'లో రేలంగి



20 ఏళ్ళనాడు బే.బీషెర్లీ టెంపుల్ గా అందరికీ అభిమాన పాత్రురాలైన బాలనటి ఇపుడు టెలివిజన్ ప్రదర్శనాలలో నాయిక పాత్రలు ధరిస్తోంది. 'లెజెండ్ ఆఫ్ స్లీపీహాలో' అనే నాటకంలో జాన్ ఎరిక్‌సన్, జూల్స్ మున్షిన్, షెర్లీ టెంపుల్, బారిస్ కార్లాఫ్.

మాత్రం కూడా విసుక్కోడు. ఈ మంచితనం, గొప్పబుద్ధిచూచి, జయచంద్రుడు ముగ్ధుడై, ఆమెను పెళ్లాడుతున్నటు ప్రకటిస్తాడు. చిన్నమనసుగల, ఆ ఉన్నకాస్తా జయచంద్రుడికి ఇచ్చుకున్న, పెద్దమనిషి పట్టమహిషి శ్రీదేవి కంట ఇది కంటకం అవుతుంది; రమణికి తను హీరోగా రమణీయ స్వప్నాలు అల్లుకున్న కిరీటికీ ఆశాభంగం కలుగుతుంది. అందువల్ల ఆయిద్దరూ ఈ యిద్దర్నీ వేరుచేసి చెరొకర్నీ పెళ్లి చేసుకోవాలని కుట్ర చేస్తారు. శ్రీదేవి, తన ప్రాణదాత రమణిన్ని చంపబోయి, కన్నతల్లికన్న మిన్నగా పెంచి పెద్దచేసిన విమలను చంపివేస్తుంది. రమణితో జయచంద్రుడు తనయింటికి వెళ్లేసరికి, ఆమె మీద హత్యానేరం ఆరోపించి శిక్ష వ్రాస్తుంది రామరాజుకు. (తండ్రికొడుకుల ఘర్షణ ఘట్టంలో గుమ్మడి స్మరణీయమైన నటన ప్రదర్శించాడు.) తత్ఫలితంగా, అక్కడ తిరిగి నాయికా నాయకులు వేరు కావడంతో, పతాక సన్నివేశం ఆరంభం అవుతుంది. మహాబలిపురం కొండలమీద తరమడం, కత్తియుద్ధం ముష్టియుద్ధం మొదలైనవన్నీ భారీఎత్తున జరుగుతాయి. 'మనసంగతి తడోపేడో తేల్చుకుందామ'ని యుద్ధానికి సిద్ధపడ్డ కిరీటిమన్యలో మనసుమార్చుకోవడం వల్ల యుద్ధం కొంచెం ఎక్కువసేపు జరుగుతుంది. అయినా బాగుంది. టి. వి. రాజు ఆ ఘట్టంలో మంచి నేపథ్య సంగీతం వినిపించారు.

'రాజనందిని'

నటులు: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, జి. వరలక్ష్మి, గిరిజ, కృష్ణకుమారి, రాగిణి, రేలంగి, గుమ్మడి, రాజనాల, ఆర్ నాగేశ్వరరావు, మహంకాళి వెంకయ్య, కె. వి. ఎస్. శర్మ, బొడ్డపాటి కృష్ణారావు, రావులపల్లి సత్యం, ఎస్. వి. జగ్గారావు.

కథ, మాటలూ పాటలూ మల్లాది రామకృష్ణశాస్త్రి, సంగీతం టి. వి రాజు, నేపథ్య గాయకులు జిక్కి, సుశీల, లీల, ఎ ఎం. రాజా, పి. నాగేశ్వరరావు, ఎం. ఎస్. రామారావు. నృత్యాలు వెంపటి సత్యం.

ఛాయాగ్రహణం రెహమాన్, ప్రసాద్, సి. నాగేశ్వరరావు, కళ తోట, సెట్స్‌నిర్మాణం చెంగయ్య, కూర్పు ఎస్. ఎస్. ప్రకాశం.


స్క్రీన్ ప్లే, దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. నిర్మాత ఎం. జగన్నాథ రావు. నిడివి 18000, స్టుడియో వినస్.

మూడు మైళ్ల జానపద సీమ

ఇది లేనిచోట్ల కూడా రామకృష్ణ శాస్త్రి గారి జానపదపదాల నాదం పదివాద్యాల పెటుగా శ్రుతిమధురంగా వినిపించింది. ఈ చిత్రంలో సంభాషణలకు కండపుష్టి ఉంది. అర్థపుష్టి ఉంది. వాటిని మనం ముట్టుకోవచ్చు. పట్టుకోవచ్చు. వాటి సౌరభాన్ని ఆఘ్రాణించి ముగ్ధులంకావచ్చు. పాటలు కూడా సొగసు, హాయులతో ఒప్పి అలరిస్తాయి. టి. వి. రాజుగారు చక్కని వరసలు కట్టారు. 'నీమీద మనసాయెరా' అనే పాట, సుశీలగాత్రంలో పట్టుదారంమీద ముత్యాలలా ప్రవహించి స్వరాలా, అక్షరాలాకూడా మధురంగా వినిపించింది.

ఈ చిత్రం నటవర్గంలో కృష్ణకుమారి పేరు చూచి ఉంటారు. ఆమెకు పోర్షను లేదు అనుకుని కూడా ఉంటారు. అది పొరబాటుకాదు. కాని ఆమె ఇందులో చాలా మంచి నృత్యం ఒకటి చేసింది. మొలనూలు వగైరాలు సహా, ఆమెను రాజకుమారుడి కథలలో నర్తకిలా ముసాబు చేశారు. నృత్యం, దానికి ఆలంబనమైన పాట కూడా చాలా బాగున్నాయి. వినోద ప్రధానమైన ఈ చిత్రానికి అది మంచి ముక్తాయింపు.

అసలు సిసలైన జానపద సీమలో, అగ్ఘతాలూ సాహసాలూ చూస్తూ, మంచి పాటలు వింటూ, నృత్యాలు చూస్తూ మూడు మైళ్ళు షికారుచేసి రావడానికి అన్ని విధాలా యోగ్యమైన మార్గం ఇది. ★



ప్రధాని సువర్ణపతకం అంగకున్న బాలచిత్రం 'హంపంచీ ఏక్ డాల్ కే' నిర్మాత శ్రీ మెయ్యప్పన్‌కు గత వారం మద్రాసు చలన చిత్ర భిమానుల సంఘం సన్మానం చేసింది (ఎడమనుండి:) శ్రీయుతులు ఎస్. బాలచందర్, ఎస్. ఎస్. వాసన్, మద్రాసు ముఖ్య మంత్రి కామరాజ్, శ్రీమతి అమ్మస్వామినాధన్, శ్రీ మెయ్యప్పన్.